





# మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం । 22 । అక్టోబర్। 2026 పేజీలు: 9


# పోలీసులకు సలాం




పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.

సంస్మరణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్.

విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు

*సంగారెడ్డి, అక్టోబర్ 21 మనం న్యూస్ ప్రతినిధి : శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలకు సలాం వారి త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు.*

2



పటాన్‌చెరులో అంబరాన్నంటిన

## విజయదశమి సంబరాలు

- మైత్రి స్టేడియంలో రావణాసుర దహనం
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

2

పటాన్చెరు, అక్టోబర్ 21 (మనం న్యూస్): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగను పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం మైత్రి స్టేడియంలో నిర్వహించిన వేడుకలు పండుగ సందడిని నింపగా, రావణాసుర దహన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

జహీరాబాద్ నియోజకవర్గంలో

## ఘనంగా దసరా మహోత్సవాలు

3




యువత తల్లిదండ్రులను గౌరవించి వారి

## ఆరోగ్యాలను కాపాడుకోవాలి

మీ కుటుంబ సభ్యులకు బీపీ, షుగర్ ఉంటే.. రోజూ వాళ్లకు గోలీలు వేయండి.

బీపీ, షుగర్ వున్న వాళ్ల ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని కాపాడుకోవాలని సూచన.

దసరా వేడుకల సందర్భంగా ప్రజలను కోరిన జగ్గారెడ్డి

5





# పోలీసులకు సలాం









**పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.**

**సంస్మరణ దినోత్సవం లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్.**

**విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు**

సంగారెడ్డి, అక్టోబర్ 21 మనం న్యూస్ ప్రతినిధి : శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలకు సలాం వారి త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ విధుల్లో పోలీసులు అనునిత్యం నిమగ్నమై ఉంటారని, ఈ క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ఎదుర్కొంటారని అన్నారు. నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు జంగయ్య (సిర్గాపూర్ పోలీస్ స్టేషన్), ఎల్లయ్య (సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్), సత్యనారాయణ (జిన్నారం పోలీస్ స్టేషన్), సురేష్ (కంగ్టి పోలీస్ స్టేషన్) ప్రజల రక్షణ కోసం చేసిన వారి ధైర్య సాహసాలను, సేవలను కొనియాడారు. పోలీస్ అమరుల కుటుంబాలకు ప్రభుత్వం జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడఖ్లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పది మంది పోలీసు సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని



నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దేశ భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. తెలంగాణ ప్రాంతంలో గతంలో నక్సలిజం ప్రభావం తీవ్రంగా ఉన్న సమయంలో ఎంతోమంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన జంగయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, సురేష్ ప్రజల రక్షణ కోసం చేసిన ప్రాణత్యాగాలు పోలీసు శాఖకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అమరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 154 మంది పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఎస్పీ అన్నారు . వీరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నలుగురు పోలీసు సిబ్బంది ఉన్నారని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల రక్షణతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని కల్పించడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.

ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యమని, అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రజల రక్షణకు అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లాలో విధినిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబీకులకు సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో అంబరాన్నంటిన
# విజయదశమి సంబరాలు



**- మైత్రి స్టేడియంలో రావణాసుర దహనం**

**- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్చెరు, అక్టోబర్ 21 (మనం న్యూస్): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగను పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం మైత్రి స్టేడియంలో నిర్వహించిన వేడుకలు పండుగ సందడిని నింపగా, రావణాసుర దహన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేడుకల్లో భాగంగా తొలుత జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో షమీ పూజ చేపట్టారు. ఆ తర్వాత మైత్రి స్టేడియంలో నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమంతో విజయదశమి సంబరాలు అట్టహాసంగా కొనసాగాయి. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, పురప్రముఖులతో కలిసి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రావణాసుర దహనం ద్వారా చెడుపై మంచి సాధించిన విజయాన్ని చాటుతూ నిర్వహించిన ఈ వేడుకలు ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విజయదశమి పండుగ ధర్మం, ధైర్యం, న్యాయం, సత్యం వంటి సద్గుణాలకు ప్రతీక అని పేర్కొన్నారు. రావణాసుర దహనం మనలోని చెడు ఆలోచనలు, అహంకారం, అన్యాయాలను విడిచిపెట్టి మంచిని ఆచరించాలనే సందేశాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సత్యం, ధర్మం బాటలో నడుస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు ఎం. సపాన దేవ్, శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పీటీసీలు జైపాల్ ముదిరాజ్, మాణిక్యం ముదిరాజ్, నాయకులు వి. ప్రకాష్ రావు, మాణిక్ ప్రభు, నర్ర బిక్షపతి, పృథ్వీరాజ్, గూడెం మధుసూదన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



# జహీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా దసరా మహోత్సవాలు











జహీరాబాద్ అక్టోబరు 21 మనం న్యూస్: జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి, న్యాల్ కల్, ఝరా సంగం, కోహిర్, జహీరాబాద్, కోహీర్, జహీరాబాద్ పట్టణాల్లో మంగళవారంనాడు రాత్రి దసరా పర్వదిన మహోత్సవాలు శాంతియుతంగా, ఘనంగా జరుపుకున్నారు. ఆయా మండలాల్లో, పట్టణాల్లో హిందూ సామాజిక వర్గానికి చెందిన ప్రతిఒక్కరూ చిన్నా, పెద్ద అన్న భేద, భావం లేకుండా ప్రజలంతా కొత్త దుస్తులు ధరించి, గ్రామ, పట్టణ పురిమెరలో అత్యంత అందంగా అలకరించిన జమ్మి చెట్టుకు భక్తిశ్రద్ధలతో వైభోవపేతంగా, ఘనంగా పూజలు చేశారు. వక్తలు దసరా పండుగ (విజయదశమి) ప్రాముఖ్యతపై వివరించారు. జమ్మి చెట్టు ఆకులను ఒకరినొకరు ఇచ్చి, పుచ్చుకుని, పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అంతకుముందు వారు ఒకరినొకరు కౌగలించుకొని, అలై,బలై చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. బుధవారం నాడు కూడా ఆయా ప్రాంతాల ప్రజలు తమ తమ గ్రామాల నుంచి వాహనాలపై నేరుగా జహీరాబాద్ పట్టణానికి చేరుకొని, తమ తమ పార్టీ నాయకుల క్యాంపు కార్యాలయాలకెళ్లి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మరికొందరు కాలినడకన వెళ్లి తమ పార్టీ అధినేతలైన ఎమ్మెల్యే కె మాణిక్ రావు, జహీరాబాద్ లోక్ సభ సభ్యులు సురేష్ కుమార్ శేట్కార్, జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, రాష్ట్ర మాజీ మంత్రి డాక్టరు ఏ చంద్రశేఖర్, రాష్ట్ర సెట్విన్ సంస్థ ఛైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టరు సిద్దం ఉజ్వల్ రెడ్డి, డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా మాజీ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్ ల క్యాంపు కార్యాలయాలకెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా పార్టీల నాయకులు కూడా వారు తమ, తమ క్యాంపు కార్యాలయాల వద్ద వచ్చిన వారిని వచ్చినట్లే అన్నదాన కార్యక్రమాలు కూడా చేశారు.









## ఆర్యవైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా సంబరాలు...

### శివాలయం వద్ద వేడుకలు, పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రముఖులు

జహీరాబాద్ పట్టణంలో ఆర్యవైశ్య యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శాంతి నగర్, పిఎన్ఆర్ కాలనీ శివాలయం వద్ద దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలు, పట్టణ ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు పండుగ వాతావరణమంతా భక్తిశ్రద్ధలతో వైభోవపేతంగా ఉత్సాహంగా, ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ఐకమత్యం, సోదరభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు షణ్ముఖ్, ప్రధాన కార్యదర్శి పబ్బతి రాకేష్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నామ రవికిరణ్ పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు రాజకీయ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. పండుగలను అందరూ కలిసి జరుపుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత, పరస్పర స్నేహభావం పెంపొందుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.









# అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

### భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

### శ్రీ మహంకాళి ఆలయం వద్ద రావణాసురు దహనం

### భక్తిశ్రద్ధల మధ్య అమ్మవారి మండపాల మధ్య పూజా కార్యక్రమాలు





గజ్వేల్ అక్టోబర్ 21 మనం న్యూస్. గజ్వేల్ పట్టణంలో దసరా వేడుకలను అంగరంగ వైభవంగా ప్రజలు నిర్వహించుకున్నారు. దసరా అనగానే కొత్త బట్టలు పిండి వంటలు బంధువుల హడావిడి రాకపోగాలతో ఎంతో ఆహ్లాదంగా మారిపోతుంది. పండుగ రోజు ప్రతి ఒక్కరూ తమ తమ ఇండ్ల వద్ద వాహనాల శుద్ధితో పాటు ఇంటి అలంకారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తారు. దసరా ఉత్సవాలు అనగానే ఎంతో ఉత్సాహాన్ని యువకులు ప్రదర్శిస్తారు. దీనిలో భాగంగానే గజ్వేల్ పట్టణంలోని వివిధ ఆలయాల వద్ద శమీ వృక్షాలను ఏర్పాటు చేయడంతో భక్తులు అక్కడికి చేరుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి శమీ వృక్షంలోని ఆకులను తీసుకొని ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆలింగనం చేసుకోవడం జరుగుతుంది. గజ్వేల్ పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయం నుండి ఎప్పటిలాగానే పట్టణంలోని పుర ప్రముఖులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు చేరుకొని అక్కడ నుండి పాలపిట్టను చూచేందుకు వెళ్లడం జరిగింది. అలాగే శ్రీ మురళీకృష్ణ ఆలయంలో ఏర్పాటు చేసిన శమీ వృక్షం వద్ద ఆలయ కమిటీ వారు పూజలు నిర్వహించి శమీ ఆకులను పంచుకొని ఆలింగనం చేసుకోవడం జరిగింది. పట్టణంలోని శ్రీ సంతోషిమాత ఆలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం తోపాటు శ్రీ మహంకాళి ఆలయాల వద్ద ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం భక్తులు అమ్మవార్లను దర్శించుకోవడం కనిపించింది. అలాగే తొమ్మిది రోజులుగా అమ్మవారి మండపాలను గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేయడం జరిగింది ఆయా మండపాల వద్ద భజన కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు ఓం హోమాలు నిర్వహించడం జరిగింది దసరా రోజు చివరి రోజు కావడంతో ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కూడా భారీ సంఖ్యలో మండపాల వద్దకు వచ్చి పూజ కార్యక్రమం నిర్వహించడం కనిపించింది. దసరా ఉత్సవాల్లో భాగంగానే శ్రీ మహంకాళి ఆలయం వద్ద రావణాసుర దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ పట్టణంలోని పుర ప్రముఖులతో పాటు ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# గుమ్మడిదల శివాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గ భవాని నిమజ్జనం

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ : చిన్న పాపని. కుమార్ గౌడ్.



గుమ్మడిదల (మనం న్యూస్) అక్టోబర్ 21 : గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని శివాలయం వద్ద నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన దుర్గాభవాని నిమజ్జన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని. కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి కృపతో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల. బాల్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు మూడు చింతల. నరేందర్ రెడ్డి, నాయకులు వెంకట్రాం రెడ్డి, ఆకుల. సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, పురోహితులు రాము శర్మ, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సోమరంపల్లిలో ఘనంగా విజయదశమి వేడుకలు

**హాజరైన ప్రముఖ న్యాయవాది, ఎస్ఎల్ఎన్ ఫౌండేషన్ చైర్మన్ నక్క శ్రీనివాస్ రెడ్డి**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సోమరంపల్లి గ్రామంలో విజయాదశమి (దసరా) వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఈ ఉత్సవాల్లో గ్రామానికి చెందిన ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ప్రముఖ న్యాయవాది, ఎస్.ఎల్.ఎన్. ఫౌండేషన్ చైర్మన్ శ్రీ నక్క శ్రీనివాస్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన హాజరుకావడంతో గ్రామంలో పండుగ వాతావరణం మరింత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు, ప్రజాప్రతినిధులకు, వివిధ పార్టీల నాయకులకు విజయాదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామస్తులంతా ఒకరికొకరు జమ్మి పత్రిని పంచుకుంటూ, పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, మరియు యూత్ సభ్యులు విరివిగా పాల్గొన్నారు.





# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ అక్టోబరు 21 మనం న్యూస్: జహీరాబాద్ మండలం హోతి (బి) గ్రామంలో జరిగిన మేకల్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేశారు.బుధవారంనాడు జరిగిన ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, గ్రామ సర్పంచి దాసరి మశ్చందర్, పార్టీ నాయకులు, ముఖ్య శ్రేణులు అమూర్ముజా,రాచప్ప,రాజు,చింటూ,నరేష్, అనిల్, సునీల్, ఇమ్మాన్యూల్,దిలీప్,సంపత్, అహ్మద్,నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించం

**ఏసీపీ సదానందం**



కోహెడ, అక్టోబర్ 21 (మనం న్యూస్): కోహెడ మండలం ధర్మసాగర్పల్లి గ్రామ సర్పంచ్ శ్రీ కరివేద చంద్రారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం రాత్రి దసరా పండుగ వేడుకల సందర్భంగా ధర్మసాగర్పల్లి గ్రామంలోని హనుమాన్ గుడి వద్ద ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా కొందరు యువకులు అక్రమంగా గుమిగూడి గ్రామంలో వర్గ వైషమ్యాలు రెచ్చగొట్టేలా, ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మరియు పల్లె వాతావరణంలో అశాంతిని సృష్టించే ఉద్దేశ్యంతో, గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి , గౌరవ రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీని రావణాసురుని రూపంలో ఫ్లెక్సీని కోహెడలోని 'మణికంఠ ఫ్లెక్సీ ప్రింటర్' షాపు నిర్వాహకుడు షేక్ ఆరిఫ్ సాయంతో తయారు చేయించి, దాన్ని కట్టెలకు కట్టి, గడ్డి పెట్టి నిప్పు అంటించి దహనం చేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ దృశ్యాలను వీడియో తీసి సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసి, ప్రజల మధ్య పగలు పెంచే విధంగా, గొడవలు సృష్టించేలా ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు .

ఈ సంఘటనకు సంబంధించి ధర్మసాగర్ పల్లి గ్రామానికి చెందిన పోతవేణి రాకేష్, లోనే హరీష్, మొతుకురు శ్రీకాంత్,గొండ అజయ్ కుమార్ అలియాస్ అభి, బండ అభిషేక్, ఫ్లెక్సీ ప్రింటింగ్ నిర్వాహకుడు షేక్ ఆరిఫ్ లపై కోహెడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని అని హుస్నాబాద్ ఏసిపి సదానందం వెల్లడించారు .

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసిపి సదానందం హెచ్చరించారు.

# విజయదశమి వేడుకల్లో అలయ్-బలయ్

**ఆత్మీయంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టరు సిద్ధం ఉజ్వల్రెడ్డిల ఆధ్వర్యంలో కార్యక్రమం.**





జహీరాబాద్ అక్టోబరు 21 మనం న్యూస్: విజయదశమి పండుగను పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంలో బుధవారం అలయ్-బలయ్ కార్యక్రమాన్ని ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు.



ఆదర్శనగర్ కాలనీలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టరు సిద్ధం ఉజ్వల్రెడ్డి నివాసంలో బుధవారంనాడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టరు సిద్ధం ఉజ్వల్రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో వారు ఆత్మీయంగా అలయ్-బలయ్ తీసుకుని విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పరస్పరం కలుసుకుని పండుగ ఆనందాన్ని పంచుకునేందుకు వేదికగా నిలిచింది. సంప్రదాయబద్ధంగా ఒకరినొకరు పలకరించుకుంటూ, ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ ,సిడిసి చైర్మన్ ఎంఎ ముబీన్,జహీరాబాద్, కోహీర్ మున్సిపల్ చైర్మన్లు మొహమ్మద్ యూనుస్, జహీరాబాద్ నియోజకవర్గ వివిధ మండలాలటెన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు,కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు,మాజీ యం.పి.పిలు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ సొసైటి చైర్మన్ లు,మాజీ యం.పి.టిసిలు,మాజీ సర్పంచు లు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబనికి అండగా మాజీ జడ్పీటీసీ ఆనంతుల అశ్విని ప్రశాంత్



కొండపాక, అక్టోబర్ 21(మనం న్యూస్ ) కొండపాక మండలంలోని మర్పడగ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త బైరి బాలయ్య మృతిని చెందిన విషయం తెలుసుకున్న కొండపాక మాజీ జడ్పీటీసీ ఆనంతుల అశ్విని ప్రశాంత్ 5000 రూపాయల ఆర్థిక సహాయం మృతిని కుటుంబ సభ్యులకు అందించారు.బైరి బాలయ్య బీ ఆర్ ఎస్ పార్టీకీ చేసిన సేవలను గుర్తుచేశారు. బైరి బాలయ్య మృతి చాలా బాధాకరం అని అన్నారు.

ఈ కష్ట సమయంలో వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని, దివంగత బైరి బాలయ్య గారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. అలాగే ప్రతి బీ ఆర్ ఎస్ కార్యకర్తకు నేను అండగా ఉంటానని చెప్పుకొచ్చారు.

# ప్రజ్ఞాపూర్‌లో ఘనంగా దసరా సంబరాలు



గజ్వేల్ అక్టోబర్ 21 మనం న్యూస్. 1948 అక్టోబర్ నుండి ఇప్పటివరకు ప్రజ్ఞాపూర్ గ్రామంలోని రామాలయం వద్ద దసరా పండుగ రోజు వేప చెట్టుకు జాతీయ జెండాను ఎగరవేసే ఆనవాయితీ మొదలైంది. ఇది కేవలం ప్రజ్ఞాపూర్ గ్రామ పంచాయతీకి మాత్రమే కాదు, తెలంగాణలో చాలా పల్లెలలో దసరా పండుగ నాడు జాతీయ జెండా ఆవిష్కరించే ఆచారం ఉంది ఈ ఆచారాన్ని చాలా గ్రామాల విడిచిపెట్టినా కూడా, ఇప్పటిదాకా 78 సంవత్సరాలుగా ప్రజ్ఞాపూర్ గ్రామంలో మాత్రం దసరా పండుగ నాడు జాతీయ జెండా ఎగరవేసే సాంప్రదాయాన్ని పాటిస్తున్నారు.ఇక ప్రతి సంవత్సరం మాదిరిగా మంగళవారం దసరా పండుగనాడు ప్రజ్ఞాపూర్ గ్రామంలో పాలపిట్టను చూడడానికి మరియు జమ్మి చెట్టుకు పూజ చేయడానికి సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక రామాలయం నుండి గ్రామస్తులంతా కలిసి బ్యాండ్ మేళాలతో ఊరేగింపు గా సిద్దిపేట రోడ్డు లో బస్ డిపో సమీపంలో జమ్మి చెట్టు వద్దకు వెళ్ళారు. అక్కడ గ్రామ అర్చకులు బెజగామా విట్టల్ శర్మ, జితేందర్ శర్మలు జమ్మి చెట్టుకు పూజ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు జమ్మి చెట్టుపైకి ఎక్కి జమ్మిని తెంపుకొని ఒకరికొకరు జమ్మి పెట్టుకొని అలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామంలో ఈ సంవత్సరం దసరా అత్యంత ఉత్సాహంగా సాగింది.ఈ దసరా ఊరేగింపులో గ్రామ మాజీ సర్పంచ్ మరియు లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త బండారు రామ్మోహన రావు, తెలంగాణ కరణం నియోగి బ్రాహ్మణ సంఘం ( టీ కే ఎన్ బి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, బండారు రాం ప్రసాద్ రావు , అడ్వకేట్ బండారు రాంపనిందర్ రావు, గ్రామ పెద్దలు చేతి రెడ్డి లింగారెడ్డి, 4 వ వార్డ్ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ ముదిరాజ్, 5వ వార్డు మన్నె రూప వెంకటేష్, మాజీ కౌన్సిలర్ మరకంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్, గ్రామ పాత్రికేయులు కాటు సతీష్, అరుణోజి వెంకటేష్ చారి, అలాగే అన్ని వర్గాల ప్రజలు అత్యంత ఉత్సాహంతో పాల్గొని దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# యువత తల్లిదండ్రులను గౌరవించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలి

**మీ కుటుంబ సభ్యులకు బీపీ, షుగర్ ఉంటే.. రోజూ వాళ్లకు గోలీలు వేయండి.**

**బీపీ, షుగర్ వున్న వాళ్ళ ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ద పెట్టి వారిని కాపాడుకోవాలని సూచన.**

**దసరా వేడుకల సందర్భంగా ప్రజలను కోరిన జగ్గారెడ్డి**







సంగారెడ్డి అక్టోబర్ 21 మనం న్యూస్ ప్రతినిధి. : యువత వారి తల్లిదండ్రులను గౌరవించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని జగ్గారెడ్డి యువతకు పిలుపునిచ్చారు . ప్రతి రోజూ దేవుడిని మొక్కే ముందే బీపీ, షుగర్ ఉన్నవారు వైద్యులు సూచించిన విధంగా మందులు వేసుకోవాలి. ఇంట్లో బీపీ, షుగర్తో బాధపడుతున్న తల్లిదండ్రులు ఉంటే వారు క్రమం తప్పకుండా మందులు తీసుకునేలా కుటుంబ సభ్యులు శ్రద్ధ పెట్టాలి'' అని జగ్గారెడ్డి ప్రజలకు సూచించారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కొడుకులు, కుమార్తెలు, కోడళ్లపై ఉందన్నారు. సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ కుటుంబ బంధాలు, పెద్దల ఆరోగ్యం, సంగారెడ్డి ప్రజలతో తనకున్న అనుబంధం గురించి భావోద్వేగంగా మాట్లాడారు.

## అంబరాన్నంటిన దసరా సంబురాలు

సంగారెడ్డిలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఏటా అంబేద్కర్ స్టేడియం వేదికగా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే దసరా వేడుకలు ఈసారి కూడా అత్యంత వైభవంగా సాగాయి. పట్టణంలోని రామమందిరంలో ప్రత్యేక భజన కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. రామమందిరం భజన మండలి సభ్యులు, భక్తులతో కలిసి జగ్గారెడ్డి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.



అనంతరం సంప్రదాయబద్ధంగా శావను తీసుకుని రామమందిరం నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఊరేగింపుగా తరలివచ్చారు.

అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాల కోసం భారీ ఏర్పాట్లు చేశారు. వేదికపై మహేశ్వరశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా జమ్మిపూజ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రావణ దహన కార్యక్రమం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీగా తరలివచ్చిన ప్రజలు రావణ దహనాన్ని ఆసక్తిగా తిలకించారు. ఆకాశంలో వెలుగులు విరజిమ్మిన బాణసంచా మెరుపులు, ఆకట్టుకునే డ్రోన్ల ప్రదర్శన ప్రేక్షకులను కనువిందు చేశాయి.ప్రముఖ సినీ నేపథ్య గాయకులచే ఏర్పాటు చేసిన సంగీత విభావరి ఆహుతులను మంత్ర ముగ్ధులను చేసింది.



## సంగారెడ్డి ప్రజలే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చారు

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానాన్ని, సంగారెడ్డి ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ''నా దగ్గర చాలా డబ్బులు ఉన్నాయని అందరూ అనుకుంటారు. కానీ నాకు వచ్చిన డబ్బును ప్రతి ఏటా సంగారెడ్డి ప్రజల కోసం పండుగలు నిర్వహించడానికి ఖర్చు చేస్తున్నాను. నలభై ఏళ్ల క్రితం చిన్న వయసులో ఉన్నప్పుడు ఇదే మైదానంలో నా స్నేహితులతో కలిసి దసరా వేడుకల్లో పాల్గొన్నాను. ఆనాటి నుంచి ఈనాటి వరకు సంగారెడ్డితో నా అనుబంధం కొనసాగుతోంది. నన్ను కౌన్సిలర్ స్థాయి నుంచి ఈ స్థాయికి తీసుకొచ్చింది సంగారెడ్డి ప్రజలే'' అని పేర్కొన్నారు.

దసరా వేదికను తాను ఎన్నడూ రాజకీయాల కోసం ఉపయోగించుకోలేదన్నారు. ''ఈ వేదికపై నుంచి నేను ఎప్పుడూ రాజకీయాలు మాట్లాడలేదు. ఓట్లు అడగలేదు. కానీ నా మనసులో ఉన్న మాటలను మాత్రం ప్రజలతో పంచుకుంటాను'' అని చెప్పారు.

## సంగారెడ్డి ప్రజలంతా నా కుటుంబమే

''కుటుంబం అంటే కేవలం నా భార్య, పిల్లలు మాత్రమే కాదు. సంగారెడ్డి ప్రజలందరినీ నా కుటుంబ సభ్యులుగానే భావిస్తాను. అందుకే ప్రతి ఏటా అందరితో కలిసి పండుగలు జరుపుకుంటాను'' అని జగ్గారెడ్డి అన్నారు.

వయసు పెరిగేకొద్దీ తల్లిదండ్రుల ఆరోగ్యంపై పిల్లలు మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యంగా బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పెద్దలు వైద్యుల సూచనల మేరకు మందులు తీసుకునేలా చూడాలన్నారు. ఇంట్లో పెద్దల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, వారికి అవసరమైన సంరక్షణ అందించాలని కోరారు. కొడుకులు, కుమార్తెలతో పాటు కోడళ్లు కూడా కుటుంబంలోని పెద్దల ఆరోగ్యంపై బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కాళ్లు, చేతులు పడిపోయిన తర్వాత ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా ప్రయోజనం లేదన్నారు.

పండుగలంటే కేవలం ఆటపాటలు, వినోదం మాత్రమే కాదని, కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు, ఆప్యాయతలు పెంపొందించుకునే సందర్భాలని ఆయన వ్యాఖ్యల ద్వారా సందేశమిచ్చారు. ప్రజల ఆరోగ్యం, కుటుంబ బంధాల ప్రాధాన్యాన్ని వివరిస్తూ జగ్గారెడ్డి చేసిన ప్రసంగం దసరా వేడుకల్లో ప్రత్యేకంగా నిలిచింది.

# వైభవంగా కొనసాగిన విద్యాధరి శరన్నవరాత్రి ఉత్సవాలు

**రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**



వర్గల్ అక్టోబర్ 21(మనం న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వర్గల్ శ్రీ విద్యా సరస్వతి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు గతతొమ్మిది రోజులుగా అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ ఉత్సవాలను ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖర్ శర్మసిద్ధాంతి నేతృత్వంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తజన సందోహంలో ఘనంగా జరిగాయి. మంగళవారం విజయదశమి పర్వదినం పురస్కరించుకొని అమ్మవారి సన్నిధిలో శమీ పూజను ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామస్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లను చేసి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదలని అందజేశారు.

# హ్యాపీ దసరా హరీషన్న..!

**- హరీష్ రావును కలిసిన నందారం నరసింహ గౌడ్**

**- దసరా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం**





అమీన్పూర్, అక్టోబర్ 21 (మనం న్యూస్):విజయదశమి పండుగను పురస్కరించుకుని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమీన్పూర్కు చెందిన స్థానిక నాయకులతో కలిసి హరీష్ రావును కలిసిన నరసింహ గౌడ్ ఆయనకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావుకు శాలువా కప్పి సన్మానించారు. విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని కోరుకుంటూ పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు.

దసరా పండుగ నేపథ్యంలో నాయకుల మధ్య ఆత్మీయ కలయికలు, శుభాకాంక్షల పరస్పర మార్పిడి సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో అమీన్పూర్కు చెందిన పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సామాన్య రైతు బిడ్డకు సముచిత ప్రాధాన్యం

**సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జ్గా చల్లారం మల్లారెడ్డి**




నంగునూరు, అక్టోబరు 21 మనం న్యూస్ :- సిద్దిపేట జిలా నంగునూరు మండలం తిమ్మాయిపల్లిలోని సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన చల్లారం మల్లారెడ్డికి రాజకీయంగా కీలక బాధ్యతలు దక్కాయి. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్గా ఆయనను నియమిస్తూ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తిమ్మాయిపల్లికి చెందిన చల్లారం మల్లారెడ్డి సామాన్య రైతు. తనకు ఉన్న వ్యవసాయ భూమిలో వివిధ పంటలతోపాటు కూరగాయలు సాగు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సామాన్య కుటుంబ నేపథ్యం,సామాజిక చైతన్యం కలిగిన మల్లారెడ్డి వ్యవసాయం చేసుకుంటూనే కల్వకుంట్ల కవిత తెలంగాణ రక్షణ సేన ఏర్పాటు చేసిన వెంటనే కవితను కలిసి ఆ పార్టీలో చేరారు. అప్పటినుంచి తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. మల్లారెడ్డి అంకిత భావాన్ని గుర్తించిన కవిత తెలంగాణ రక్షణ సేన సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారు. తనకు సముచిత ప్రాధాన్యత కల్పించి, కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు చల్లారం మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.

పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని మల్లారెడ్డి తెలిపారు. ప్రజలకు చేరువగా ఉంటూ, పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతానని వెల్లడించారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన నాయకుడికి నియోజకవర్గ స్థాయిలో కీలక బాధ్యతలు దక్కడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# సొంతింటి కల నెరవేరింది..

**తడ్ దన్ పల్లి లో ఇందిరమ్మ గృహప్రవేశం**





చౌటకూర్ అక్టోబర్ 21 (మనం న్యూస్) మండలంలోని తార్దన్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వార్డ్ మెంబర్ భాను చందర్ గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు బోడపట్ల గణేష్ హాజరై నూతన గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ మల్లా రెడ్డి మాట్లాడుతూపేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

గృహప్రవేశం సందర్భంగా కుటుంబ సభ్యులు నాయకులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మండల అధ్యక్షుడు బోడపట్ల గణేష్ మైనార్టీ  అధ్యక్షుడు మౌలానా సర్పంచులు పామేనా అంజమ్మ రామచంద్ర రెడ్డి మల్లారెడ్డి వార్డ్ మెంబర్లు రమేష్ భానుచందర్ కృష్ణ కాంత్ జయమ్మ కాంగ్రెస్ నాయకులు గొల్ల రాములు శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్ ప్రభాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాశీనాథ్ విష్ణువర్ధన్ రెడ్డి పాండరీ షఫీ సుదర్శన్ ఆంజనేయలు అశోక్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్పూర్లో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్

**శివాజీ యూత్ జట్టుకు ప్రథమ బహుమతి..**
**జూనియర్ అఖిల్ జట్టుకు ద్వితీయ బహుమతి**

చౌటకూర్ అక్టోబర్ 21 (మనం న్యూస్)

చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చంటి గీతారాణి రమేష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ పోటీల్లో పలు జట్లు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నాయి.హోరాహోరీగా సాగిన పోటీల్లో ఊపరిగూడెం గ్రామానికి చెందిన శివాజీ యూత్ జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. సుల్తాన్పూర్కు చెందిన జూనియర్ అఖిల్ జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది. ప్రథమ బహుమతిగా రూ.8,000 నగదును గ్రామ ఉపసర్పంచ్ మహేష్ యాదవ్ స్పాన్సర్ చేయగా, ద్వితీయ బహుమతిగా రూ.4,000 నగదును పట్లోళ్ల చెన్నం రెడ్డి అందించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల వైపు ఆసక్తి పెంచుకోవడంతో పాటు, ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. యువతలో ఐక్యత, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడా కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.టోర్నమెంట్ సందర్భంగా యువకులు, క్రీడాకారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమం ఆద్యంతం సందడిగా సాగింది.




# హరీష్ రావును కలిసిన బీఆర్ఎస్ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి

**- దసరా శుభాకాంక్షలు తెలిపిన పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు**



=============



రామచంద్రాపురం, అక్టోబర్ 21 (మనం న్యూస్): దసరా పండుగను పురస్కరించుకుని పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి, శాసనసభలో బీఆర్ఎస్ ఉపనేత హరీష్ రావును, తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు ఒకచోట చేరి శుభాకాంక్షలు తెలుపుకోవడం, ఆత్మీయంగా పలకరించుకోవడం సందడిగా సాగింది. ఈ సందర్భంగా హరీష్ రావుకు పార్టీ నాయకులు శాలువతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్చెరు మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డితో పాటు పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లింగాయత్ సమాజ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఎంఆర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ శివకుమార్



జహీరాబాద్ అక్టోబరు 21 మనం న్యూస్:జహీరాబాద్ పట్టణంలోని బసవ ఫంక్షన్ హాలులో దసరా పండుగను పురస్కరించుకొని లింగాయత్ సమాజ్ జహీరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ మల్కాపూర్ శివకుమార్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దసరా పండుగను పురస్కరించుకొని లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలోని ప్రజల మధ్య ఆత్మీయతను, ఐక్యతను పెంపొందించడంతో పాటు, సంప్రదాయాలు మరియు సంస్కృతిని భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా సమాజ సభ్యులందరూ ఒకచోట చేరి పండుగ ఆనందాలను పంచుకోవడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ కురుమ, మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, పార్టీ సీనియర్ యువనేత నామా రవికిరణ్ గుప్తా,లింగాయత్ సమాజ్ ప్రతినిధులు, సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా రోజు కొండపాక గ్రామ పంచాయతీ కార్మికులతో ఆత్మీయ విందు

**కార్మికులతో అలింగానం చేసుకుంటు శుభాకాంక్షలు తెలిపిన కొండపాక మాజీ జడ్పీటీసీ**



కొండపాక, అక్టోబర్ 20 (మనం న్యూస్ ) దసరా పండుగ సందర్భంగా కార్మికులకు రెండు రోజుల ముందు దుస్తుల పంపిణీ చేసిన కొండపాక జడ్పీటీసీ ఆనంతుల అశ్విని ప్రశాంత్. దసరా పండగకు వారి ఇంటి లోనే కార్మికులకు విందును ఏర్పాటు చేసి కార్మికులతో కలిసి భోజనం చేశారు.దసరా పండగ రోజు సాయంత్రం కార్మికులతో కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్మికులను అందరినీ అలింగానం చేసుకుంటు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులకు కానీ ప్రజలకు కానీ ఏ అవసరం వచ్చిన నేను ముందు ఉంటా అని మాజీ జడ్పీటీసీ ఆనంతుల అశ్విని ప్రశాంత్ వారికీ భరోసా కల్పించారు.అలాగే రానున్న రోజులలో బి ఆర్ ఎస్ ప్రభుత్వమే వస్తుంది అని బి ఆర్ ఎస్ నాయకులు ఎవరు ఆధర్యాపడకుండా అన్ని కార్యక్రమలలో ముందు ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలి అని చెప్పుకొచ్చారు. తెలంగాణ లో కెసిఆర్ చేసిన అభివృద్ధి తప్పు రేవంత్ రెడ్డి చేసింది ఏమి లేదు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమం లో కొండపాక గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు సింగటం రాములు,భోద్దుల తిరుపతి,మంతెన నాగరాజు, రేపాక స్వామి, పోయిల శ్రీనివాస్, మంతురి మహేష్, గణపురం భిక్షపతి మరియు గ్రామ పంచాయతీ కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కొండపాక ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గష్టమి వేడుకలు

కొండపాక, అక్టోబర్ 20( మనం న్యూస్ ) కొండపాక లో శివాలయం దగ్గర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దుర్గష్టమి వేడుకలు తొమ్మిది రోజులు ఘనంగా నిర్వహించారు. అలాగే దసరా రోజు సాయంత్రం రావణ దహనం కార్యక్రమం నిర్వహించారు.తొమ్మిది రోజుల కార్యక్రమలలో భాగంగా ఒక రోజు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు.కొండపాక గ్రామ ప్రజలు అందరు సుఖాసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి అని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో చింతకింది శరత్, మంచాల రాజు, తుప్పుడు సురేష్, మంచాల భరత్ మరియు యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## భక్తితోనే భగవంతుని జయించవచ్చు

**పిప్రి నుండి తుల్జాపూర్ కు పాదయాత్ర ప్రారంభించిన సర్పంచ్ మాలి పటేల్ మారుతి,,**

మనూర్ అక్టోబర్ 21(మనం న్యూస్): నారాయణఖేడ్ మండలం పిప్రి గ్రామ సర్పంచ్ మాలి పటేల్ మారుతి బుధవారం ఉదయం తుల్జాపూర్ భవానీ మాత దర్శనానికి పాదయాత్ర ప్రారంభించారు.

దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం పిప్రి గ్రామ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. గ్రామస్తులు, యువకులు జై భవానీ నినాదాలతో ఘనంగా పాదయాత్ర ప్రారంభించారు.

గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని అమ్మవారిని దర్శించుకుంటున్నట్లు వారు తెలిపారు.

ఈ పాదయాత్ర ద్వారా పిప్రి నుండి తుల్జాపూర్ వరకు సుమారు 250 కి.మీ నడిచి వెళ్లనున్నట్లు తెలిపారు, ఈ పాదయాత్రలో సర్పంచ్ సతీమణి రాణెమ్మ, మాలి పటేల్ లక్ష్మి, మాలి పటేల్ జ్యోతి, బిరాధర్ ఇందమ్మ, షాబాద్ కవిత, మాలి పటేల్ రవీందర్ పటేల్, శెట్కర్ షర్లప్ప, వడ్ల కాశీనాథ్ ఆచార్య, శివకుమార్ స్వామి, శ్రీకాంత్, బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జిఎంఆర్‌కి దసరా శుభాకాంక్షలు

**మర్యాదపూర్వకంగా కలిసిన గుమ్మడిదల నేతలు.**

గుమ్మడిదల ( మనం న్యూస్) అక్టోబర్ 21 : దసరా పండుగను పురస్కరించుకొని బుధవారం నాడు పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని. కుమార్ గౌడ్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, సి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చిమ్ముల. గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ కౌన్సిలర్లు మరియు బి ఆర్ ఎస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుత్ షాక్‌తో గాయపడిన హెల్పర్

**ఫీడర్ ఆన్ చేయడంలో పొరపాటే ప్రమాదానికి కారణమని గ్రామస్థుల ఆరోపణ**

నంగునూరు, అక్టోబరు 21 మనం న్యూస్:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు విధులు నిర్వహిస్తున్న ఓ విద్యుత్ హెల్పర్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. నంగునూరు మండలం సిద్ధన్నపేట లో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. విద్యుత్ స్తంభంపై మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో వస్తాదుల లక్ష్మయ్య షాక్కు గురై స్తంభంపై నుంచి కిందపడిపోయాడు. తీవ్ర గాయాలతో రక్తస్రావం కావడంతో స్థానికులు వెంటనే స్పందించి ఆస్పత్రికి తరలించారు.వివరాల్లోకి వెళ్తే.. నంగునూరులోని విద్యుత్ ఉపకేంద్రం నుంచి సిద్ధన్నపేట ఫీడర్కు ఎల్సీ (లైన్ క్లియర్) తీసుకున్న లక్ష్మయ్య, గ్రామంలో విద్యుత్ స్తంభంపై ఉన్న సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేపట్టాడు. ఈ క్రమంలో విద్యుత్ ఉపకేంద్రంలో ఫీడర్ నిర్వహణకు సంబంధించి జరిగిన పొరపాటు కారణంగా సిద్ధన్నపేట ఫీడర్కు విద్యుత్ సరఫరా అయినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో స్తంభంపై పనిచేస్తున్న లక్ష్మయ్య ఒక్కసారిగా విద్యుత్ షాక్కు గురై కింద పడిపోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు క్షణం ఆలస్యం చేయకుండా లక్ష్మయ్యను రక్షించేందుకు ముందుకొచ్చారు. తీవ్ర గాయాలతో బాధపడుతున్న అతడిని వెంటనే సిద్దిపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం లక్ష్మయ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు సకాలంలో స్పందించి ఆస్పత్రికి చేర్చడంతో ప్రాణాపాయం తప్పినట్లు సమాచారం. రోజువారీ విధుల్లో భాగంగా విద్యుత్ మరమ్మతులు చేస్తూ ప్రమాదానికి గురైన కార్మికుడి పరిస్థితి స్థానికులను కలచివేసింది.



విద్యుత్ ఉపకేంద్రంలో ఫీడర్ ఆన్ చేసే సమయంలో జరిగిన పొరపాటే ఈ ప్రమాదానికి కారణమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఎల్సీ ఇచ్చిన ఫీడర్ను కాకుండా మరో ఫీడర్ను ఆన్ చేయాల్సిన క్రమంలో పొరపాటు జరిగి సిద్ధన్నపేట ఫీడర్కు విద్యుత్ సరఫరా అయిందని వారు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

ప్రజలకు వెలుగులు అందించేందుకు నిరంతరం శ్రమించే విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత శాఖ అధికారులపై ఉంది. ఫీడర్ నిర్వహణలో సమన్వయం, ఎల్సీ విధానాల అమలు, మరమ్మతులు పూర్తయ్యే వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత వంటి భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రమాదానికి దారితీసిన కారణాలను గుర్తించాలని, బాధ్యుల నిర్లక్ష్యం తేలితే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అదే సమయంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మయ్య త్వరగా కోలుకోవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.



# మల్లికార్జున నగర్లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపు

**– చీర, నోట్ల దండ, వెండి నాణేల వేలంలో భారీ ధరలు**

**– లక్కీ డ్రాలో విజేతలకు బహుమతులు**

రామచంద్రాపురం, అక్టోబర్ 21 (మనం న్యూస్) : రామచంద్రాపురం పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 20వ సంవత్సరపు దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వేలం పాటలు భక్తుల్లో ఉత్సాహాన్ని నింపాయి. వేలం పాటల్లో పాతూరి కాంక్ష రూ.1,30,000కు చీరను, శివనారాయణ రూ.1,36,000కు నోట్ల దండను, ఎర్రసూరి పవన్ రూ.1,16,000కు వెండి నాణేలను దక్కించుకున్నారు. అదేవిధంగా నిర్వహించిన లక్కీ డ్రాలో చీరను భూపాల్ రెడ్డి, వెండి నాణేలను దీప్తి గెలుచుకున్నారు. కాలనీవాసులు, భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐక్యత, ఆధ్యాత్మిక వాతావరణానికి ప్రతీకగా నిలిచాయి.

# రాజ్యసభ సభ్యుడు వేం. నరేందర్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు

**మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ : నీలం. మధు ముదిరాజ్.**

**నల్లవల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు : కొరివి. సురేష్.**

గుమ్మడిదల ( మనం న్యూస్ ) అక్టోబర్ 21 : రాజ్యసభ సభ్యులు వేం. నరేందర్ రెడ్డిని బుధవారం నాడు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం. మధు ముదిరాజ్ తో కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని నల్లవల్లి గ్రామ సర్పంచ్ కొరివి. రాణి భర్త కొరివి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపతో ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.





# సుల్తాన్‌పూర్‌లో తాగునీటి సమస్యకు చెక్

**7వ వార్డులో నూతన వాటర్ ట్యాంక్ ప్రారంభం**

చౌటకూర్, అక్టోబర్ 21 (మనం న్యూస్): దసరా పండుగను పురస్కరించుకుని చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ గ్రామపంచాయతీలోని 7వ వార్డులో నూతన వాటర్ ట్యాంక్ను సర్పంచ్ చంటి గీతారాణి ప్రారంభించారు. వార్డు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయాలనే లక్ష్యంతో ఈ వాటర్ ట్యాంక్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నూతన వాటర్ ట్యాంక్ అందుబాటులోకి రావడంతో 7వ వార్డులో తాగునీటి సరఫరా మరింత మెరుగుపడనుంది. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. నూతన వాటర్ ట్యాంక్ ఏర్పాటుతో 7వ వార్డు ప్రజలకు తాగునీటి సమస్యకు కొంతమేర పరిష్కారం లభించనుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధే లక్ష్యం ప్రజల సంక్షేమమే ధ్యేయం అనే ఉద్దేశంతో గ్రామంలో అభివృద్ధి పనులను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చంటి గీతారాణి రమేష్ ఉప సర్పంచ్ గొల్ల మహేష్ యాదవ్ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి వార్డు సభ్యుడు చిన్నంరెడ్డి కాంగ్రెస్ నాయకులు మరియు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో ఘనంగా దసరా ఉత్సవాలు



























Photos by- టి. మురళి